


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :82 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ ఆదివారం 28 డిసెంబర్ 2025



## కేసీఆర్ కు సరైన మొగుడు

# రేవంత్ రెడ్డి

### - అసెంబ్లీ సాక్షిగా 'ఢీ' అంటే 'ఢీ'..

### -గులాబీ బాస్‌కు ముచ్చెమటలు పట్టిస్తున్న సీఎం



అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/హైదరాబాద్ :
తెలంగాణ రాజకీయ క్షేత్రంలో దశాబ్ద కాలం పాటు ఎదురులేని నాయకుడిగా వెలిగిన కేసీఆర్‌కు అసలైన సవాల్ రేవంత్ రెడ్డి రూపంలో ఎదురవుతోంది. పదేళ్ల పాటు అధికారాన్ని చెలాయించి, విపక్షాలను తన మాటచాతుర్యంతో కట్టడి చేసిన కేసీఆర్‌కు, ఇప్పుడు అదే స్థాయిలో ధీటుగా సమాధానం చెప్పే నాయకుడు దొరికాడనే చర్చ సర్వత్రా సాగుతోంది. రాజకీయ విశ్లేషకులు సైతం కేసీఆర్ వ్యూహాలకు రేవంత్ వద్దే సరైన విరుగుడు ఉంది అని అభిప్రాయపడుతున్నారు.

**వ్యూహానికి ప్రతివ్యూహం.. మాటకి మాట**

గతంలో కేసీఆర్ విసిరే సెటైర్లకు ప్రతిపక్ష నేతలు తడబడేవారు. కానీ, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి సీన్ రివర్స్ అయింది. అసెంబ్లీ వేదికగా బడ్జెట్ సమావేశాల్లో గానీ, శ్వేతపత్రాల విడుదల సమయంలో గానీ కేసీఆర్ విమర్శలను రేవంత్ తనదైన శైలిలో తిప్పికొడుతున్నారు.హైడ్రా ద్వారా ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతూ చెరువుల ఆక్రమణలను తొలగిస్తూ, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతున్నారు.కేసీఆర్ మార్క్ రాజకీయాన్ని రేవంత్ రెడ్డి తనదైన మాస్ స్టైల్‌తో పాలనా పట్టు సాధించి చెక్ పెడుతున్నారనేది రాజకీయ వర్గాల మాట.

**బీఆర్ఎస్ కోటలో రేవంత్ కలకలం**

పదేళ్ల పాటు పటిష్టంగా ఉన్న గులాబీ కోటను రేవంత్ రెడ్డి తన దూకుడుతో కదిలిస్తున్నారు. వరుసగా ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో కేసీఆర్ ఇబ్బందుల్లో పడ్డారు. గతంలో కేసీఆర్ ఇతర పార్టీల నేతలను ఎలాగైతే ఆకర్షించారో, ఇప్పుడు అదే వ్యూహాన్ని రేవంత్ అమలు చేస్తూ బీఆర్ఎస్‌ను బలహీనపరుస్తున్నారు.గల్లీ నుండి ఢిల్లీ దాకా ఇప్పుడు ఇదే చర్చ నడుస్తోంది. కేసీఆర్ లాంటి చాణక్యుడిని నిలవరించాలంటే రేవంత్ లాంటి ధైర్యవంతుడే సరైన జోడీ అని కాంగ్రెస్ శ్రేణులు సంబరపడుతున్నాయి. కేసీఆర్ కు సరైన మొగుడొచ్చాడు.. మొండివాడు వచ్చాడని అని ప్రజల్లో చర్చ జరుగుతుంది.భయం అన్న పదం ఎరుగకుండా, కేసీఆర్ ఫ్యామిలీని నేరుగా టార్గెట్ చేస్తూ రేవంత్ చేస్తున్న అటాక్ చూస్తుంటే తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ రెడ్డి మాస్ లీడర్ గా ఎదిగారని స్పష్టమవుతోంది.కేసీఆర్ అధికారాన్ని, అహకారాన్ని అణిచివేసే సత్తా ఒక్క రేవంత్ రెడ్డికే ఉంది. తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కొత్త యుద్ధం మొదలైందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.



## ఖర్గే సొంత రాష్ట్రం కర్ణాటకలో పంచాయితీ చూసుకోవాలి: -రఘునందన్ రావు

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముందుగా సొంత రాష్ట్రం కర్ణాటకలో పంచాయితీని చక్కదిద్దుకోవాలని, అక్కడ రేపు ఎన్నికలు వస్తే పరిస్థితి ఏమవుతుందో చూసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

150 పథకాల్లో కాంగ్రెస్ హయాంలో మహాత్మా గాంధీ పేరు పెట్టింది రెండు, మూడు పథకాలకు మాత్రమేనని రఘునందన్ రావు అన్నారు. దేశంలో నకిలీ గాంధీల మాటలను ఎవరూ నమ్మే పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేయడంపై ఆయన స్పందించారు. గాంధీ పేరు లేకుంటే నకిలీ గాంధీలకు మనుగడ ఉండదని భయపడుతున్నారని విమర్శించారు.

మహాత్మా గాంధీపై సోనియా గాంధీ కుటుంబానికి చిత్తశుద్ధి ఉంటే వారి హయంలో గాంధీ పేరుతో ప్రవేశపెట్టిన పథకాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసపై కాంగ్రెస్ కనీసం ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. రాహుల్ గాంధీ తన తండ్రి ప్రవేశపెట్టిన ఈవీఎంలను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్లు, బీజేపీ గెలిస్తే ఈవీఎంలు పనిచేయనట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

రాహుల్ గాంధీకి తన తండ్రి అంటే ఏమాత్రం గౌరవం, విశ్వాసం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నో ముక్కలైందని, ఇప్పుడు దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూపాయి కూడా అందడం లేదని మండిపడ్డారు.

కేటీఆర్, హరీశ్ రావులతో ఏమీ కావడం లేదని కేసీఆర్ బయటకు వచ్చారని, కానీ ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాల్లో ఏమాత్రం ఉండదని రఘునందన్ రావు అన్నారు. ఇంట్లో పంచాయితీతో బీఆర్ఎస్ ఉనికి ప్రమాదంలో పడిందని, అందుకే కేసీఆర్‌ను బయటకు తీసుకువచ్చారని అన్నారు.

## కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయి: కేటీఆర్

### -కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారన్న కేటీఆర్

### -72 ఏళ్ల వయస్సున్న నాయకుడిని పట్టుకుని శాపనార్థాలు పెట్టడం దారుణమని వ్యాఖ్య

### -రేవంత్ రెడ్డికి ఒక్క భాష మాత్రమే వచ్చని, నాకు మూడు భాషలు వచ్చాయన్న కేటీఆర్

పార్టీ అధినేత కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. రెండుసార్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా పనిచేసిన, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన 72 ఏళ్ల నాయకుడిని వ్యక్తిగతంగా దూషించడం బాధాకరమని అన్నారు.

ఒకసారి కాలు విరిగినందుకు సంతోషిస్తారు... మరోసారి, మరణించాలని శాపనార్థాలు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి ఒక భాష మాత్రమే వచ్చని, తనకు మూడు భాషలు వచ్చని, తాను తలుచుకుంటే హిందీ, ఇంగ్లీష్, తెలుగులో మాట్లాడగలనని అన్నారు.అయితే, తన తల్లిదండ్రులు నేర్పిన సంస్కారం, ముఖ్యమంత్రి పదవికి ఉన్న గౌరవం కారణంగా తాను విమర్శించదలచుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైందని అన్నారు.మహబూబాబాద్‌లో జరిగిన



బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల్లో గెలిచిన వారికి, స్వల్ప తేడాతో ఓటమి పాలైన వారికి, పార్టీ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికార పార్టీకి ఓటు వేస్తే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఓటర్లు భావిస్తారని, కానీ తెలంగాణలో పరిస్థితి భిన్నంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధించారని ఆయన కొనియాడారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కవిత విమర్శలు

### -ప్రభుత్వం మారినా ఇంకా సర్వేలే జరుగుతున్నాయని విమర్శ

### -అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందాలన్న కవిత

### -సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టీకరణ



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా డిండి ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా సర్వేలే జరుగుతున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. నాగర్ కర్నూలు జిల్లాలో 'జనం బాట' కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని ఆరోపించారు. మెడికల్ కళాశాల కోసం 40 ఎకరాల భూమిని దళితుల నుంచి బలవంతంగా లాక్కున్నారని ఆమె ఆరోపించారు.

కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చారని ఆమె అన్నారు. దుందుభి నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటీపోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందాలని ఆమె అభిప్రాయపడ్డారు. తాను సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టును పరుగులు పెట్టించారని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని కాంగ్రెస్ సర్కారును ప్రశ్నించారు.

కాగా, కవిత తన పర్యటనలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు

## జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు సమీక్ష

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మంత్రులు, ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల పునర్విభజనపై ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

గత నెల 27న ప్రభుత్వం జిల్లాల ఏర్పాటుపై ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ గడువు నేటితో ముగియడంతో, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు వచ్చాయి. ఈ అభ్యంతరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి, తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.సమావేశంలో కొన్ని కీలక ప్రతిపాదనలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా రాజంపేటను కడపలో, రాయచోటిని మదనపల్లె జిల్లాలో, గూడూరును నెల్లూరు జిల్లాలో, పొదిలిని ప్రకాశం జిల్లాలో, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో కలపడం వంటి అంశాలపై కూడా చర్చించారు. అందిన అన్ని అభ్యంతరాలను సమీక్షించిన అనంతరం డిసెంబర్ 31న పునర్విభజనపై తుది నోటిఫికేషన్‌ను విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కాగా, ఇటీవల ప్రకటించిన 3 కొత్త జిల్లాలతో కలిపి రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 29కి చేరనుంది.



# విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలి

## -గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది

అక్షర విజేత: చిగురుమామిడి:
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఏడు రోజులపాటు శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు.శనివారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ జంగా శిరీష రమణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములై ఉండాలని, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.పచ్చదనం పరిశుభ్రత,ఆరోగ్యం పైన అవగాహన, మూఢనమ్మకాలు, సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడటం వంటి కార్యక్రమాల ద్వారా సమాజ శ్రేయసుకు తోడ్పడాలని హితువు పలికారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆత్మీయ అతిథిగా విచ్చేసిన,ఎన్ఎస్ఎస్ ఇందిరాగాంధీ జాతీయ అవార్డు గ్రహీత సుంకోజి మనోహరాచారి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం యొక్క లక్ష్యాలను, దానిలో పాల్గొనడం వలన విద్యార్థులకు చేకూరే ప్రయోజనాలను వివరించారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ను ఉత్తేజ పరచుటకై ఆలపించిన గానం అందరిని ఆకట్టుకున్నది.కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొంటూ, గ్రామాభివృద్ధిలో విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా భాగస్వాములు కావాలని కోరారు.మండల విద్యాధికారి వోజ్జల పావని మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, సేవ ద్వారా మనో వికాసంతో పాటు వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని అన్నారు.
గ్రామ వైద్యాధికారిణి నిహారిక గ్రామీణ మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను వివరించి, వాటిపై అవగాహన కల్పించడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు.
ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. ఇందిర నైనా




దేవి ఏడు రోజులపాటు నిర్వహించనున్న శిబిర కార్యక్రమాల వివరాలను తెలిపారు. వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని గ్రామ ఉపసర్పంచ్ రాజు పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ బాలరాజు వాలంటీర్లతో గ్రామాభివృద్ధి, సమాజ శ్రేయస్సుకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్, మంతెన ప్రియాంక, అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన నూతన సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్

## -మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్

అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామ నూతన సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ వార్డు సభ్యులతో కలిసి శనివారం రోజు మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,మర్కూక్ మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ సీనియర్ నాయకుల సమక్షంలో మాజీ మంత్రి హరీష్ రావును కలిసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా మాజీమంత్రి హరీష్ రావు మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి మొదటగా శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు పనిచేయాలని,ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజా సేవకుడిగా ముందుండాలని,రానున్న రోజుల్లో అధికారం మనదే అని పార్టీ నాయకులు కార్యకర్తలతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిన్న బోయిన మల్లేశం,మ్యాకాల శ్రీనివాస్,దండు కరుణాకర్,దేగల ప్రభాకర్,నిరుడి రాజు,చెక్కల స్వామి,తాడూరి నవనీతలక్ష్మణ్,కొండనోళ్ళ లక్ష్మి,ఊళ్లే లావణ్య,కొండనోళ్ళ లక్ష్మి వారితో పాటు నాయకులు బేతి నరేందర్ రెడ్డి,పిట్ల సత్యనారాయణ,కిష్టయ్య గౌడ్,ఎడెల్లి మల్లేశం,రాజేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,ఆంజనేయులు,మధుసూదన్ రెడ్డి,అజయ్,లక్ష్మణ్,కరుణాకర్,దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.ద

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన 252 జీవోను వెంటనే రద్దు చేయాలి అని జిల్లా కలెక్టర్ కి వినతి.

## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు 8 నియోజకవర్గాల జర్నలిస్టుల ధర్నా.-జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి.

## టియుడబ్ల్యూజే 143 హెచ్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్ సాగర్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల ఆందోళన తెలంగాణలోని వర్కింగ్ జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియూడబ్ల్యూజె-హెచ్143) సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రంగారెడ్డి జిల్లాలోని 7 నియోజకవర్గాల అధ్యక్షులు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీయూడబ్ల్యూజే 143 హెచ్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్ సాగర్ హాజరై మాట్లాడుతూ...ప్రభుత్వం వెంటనే 253 జీవోను రద్దుచేసి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులను ఇచ్చేలా చూడాలని టీయూడబ్ల్యూజే 143 హెచ్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్ సాగర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడ్డాక గత ప్రభుత్వ హయాంలో పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో దాదాపు 23 వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, వర్కింగ్ జర్నలిస్టులకు పూర్తి వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకువచ్చిన 252 జీవో ఉందన్నారు. పెద్ద, మధ్య, చిన్న తరహా పత్రికలన్నింటిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానల్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు సైతం ఈ జిఓతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు సైతం అక్రిడేషన్ కార్డు రాకుండా నిబంధనలు పెట్టడం జరిగిందన్నారు. కొత్త 252 జిఓతో దాదాపు 13 వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడేషన్ రాకుండా పోతాయని అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే నినాదంతో పనిచేసిన జర్నలిస్టులకు ఇక మొండిచెయే గతి అన్నారు. గత ప్రభుత్వంలో జీవో 239 ప్రకారం కేబుల్ ఛానల్ లోకి రాష్ట్ర స్థాయిలో 12 జిల్లా స్థాయిలో 4 అక్రిడేషన్లు ఇవ్వగా, ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్స్ పై కక్ష గట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు కూడా



ఇవ్వకుండా జీవో తేవడం అమానుషమన్నారు. 252 జిఓను రద్దుచేసి, వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు.
ఇబ్రహీంపట్నం నుండి భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరిన జర్నలిస్టులు.
అల్లం నారాయణ నేతృత్వంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అప్లికేషన్ కార్డులు.
ఇబ్రహీంపట్నం టియుడబ్ల్యూజే హెచ్ 143 అధ్యక్షులు డాక్టర్.సురమోని సత్యనారాయణ.
ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టియుడబ్ల్యూజే హెచ్ 143 అధ్యక్షులు డాక్టర్.సురమోని సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు ఇబ్రహీంపట్నం చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బైకులపై, కార్లపై ర్యాలీగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. సూరమోని సత్యనారాయణ మాట్లాడుతూ... గత



ప్రభుత్వం హయాంలో మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలోనే రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఉచిత ఇంటి స్థలాలు, ఆరోగ్యపరంగా హెల్త్ కార్డులు ఇంకా అనేక రకాలుగా లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. టి యు డబ్ల్యూ జే 143 హెజ్ యూనియన్ తోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు లబ్ధి పొందడం జరిగిందని, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబానికి సైతం అండగా ఉండి ఆర్థికంగా సహాయం చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడి, జర్నలిస్టులకు అన్ని రకాలుగా న్యాయం చేసే ఏకైక యూనియన్ టియుడబ్ల్యూజే 143 హెచ్ మాత్రమేనని ఆయన అన్నారు. ప్రభుత్వం 252 జీవోను సవరించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇచ్చేవరకు తమ యూనియన్ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరికృష్ణ రెడ్డి, చెరుకూరి రాజు, చెరుకూరి మహేందర్, నియోజవర్గ నాయకులు, సీనియర్ జర్నలిస్టులు చీమల రామకృష్ణ యాదవ్, హనుమంతు సుదర్శన్, సూరమోని బాబు, రాపర్తి సంతోష్, నల్లోల్ల రవీందర్, మహేందర్ గౌడ్, రాఘవేందర్, మోలుగు శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, పసునూరి వెంకటేష్, చెరుకూరి మల్లేష్, సురేష్, దశరథ, చెనమోని గోపాల్, భూచక్రం గౌడ్, మహేష్ చారి, బుగ్గ రాములు, రామ్ చందర్, పానుగంటి నరేందర్, సొప్పరి యాదగిరి, నల్లోల్ల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందుర్తి సెక్షన్ పరిధిలో విద్యుత్ ఉద్యోగుల బదిలీలు

అక్షర విజేత: చిగురుమామిడి
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని విద్యుత్ సెక్షన్ ఆఫీసులో ఉద్యోగుల బదిలీలు జరిగాయి. శనివారం రోజున గత కొంతకాలంగా ఇందుర్తి గ్రామంలో లైనింగ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన బోనాద్రి రాములు పదోన్నతిపై సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గా



తాడికలకు బదిలీ కాగా అతని స్థానంలో రేకొండ గ్రామ వాస్తవ్యులు నల్లగొండ లైన్మెన్ పదోన్నతి పై ఇందుర్తికి లైన్ ఇన్స్పెక్టర్ గా వచ్చిన తీగల రవీందర్ ను ఇరువూరు ఉద్యోగులను లక్ష్మీ చారిటబుల్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథరెడ్డి సెక్షన్ ఏఈ అన్వేష్ సబ్ ఇంజనీర్ హరీష్ లతో కలిసి బదిలీపై వెళ్తున్న లైన్స్ ఇన్స్పెక్టర్ బోనాద్రి రాములు నూతనంగా వచ్చిన లైన్ ఇన్స్పెక్టర్ తీగల రవీందర్ శాలువాలతో సన్మానించి అభినందించారు అనంతరం చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు పదోన్నతులు జరుగుతూనే ఉంటాయని ఎక్కడ ఉద్యోగం చేసిన విధులు సక్రమంగా నిర్వహించినప్పుడే ఇలాంటి గుర్తింపు లభిస్తుందన్నారు విద్యుత్ ఉద్యోగులు ముఖ్యంగా రైతులకు ఎల్లప్పుడూ గ్రామాల్లో అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు రాములు గత కొంతకాలంగా ఇందుర్తి గ్రామంలో రైతులకు సేవలందించడంలో ముందుండేవారని కొనియాడారు ఈ కార్యక్రమంలో లైన్మెన్లు ప్రసాద్ బండి రాజయ్య జేఎల్ఎం రమేష్ చరణ్ బాబురావు ఆఫీస్ సబార్డినేటర్ పోతర వేణి కుమారస్వామి సెక్షన్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దారి తప్పి వచ్చిన పశువులను గోశాలకు పంపిస్తాము.

## బండ లేమూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ పాండురంగారెడ్డి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
దారిదప్పి వచ్చిన పశువులను మూడు రోజులలో సంబంధిత రైతులు వచ్చి తీసుకెళ్లాలని లేనియెడల వాటిని గోశాలకు పంపిస్తామని బండ లేమూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ పాండురంగారెడ్డి ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులు గా గుర్తుతెలువని పశువులు బండలేమురు అడవి ప్రాంతంలో ఉంటూ రైతులు వేసిన పంటలను మేసి తీవ్రంగా నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు. ఇట్టి పశువులను ఇక్కడి నుంచి తరలించాలని రైతులు పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగింది. వారం రోజుల క్రితం చేలు మేయడానికి వచ్చిన సుమారు 15 పశువులను రైతులు బంధించారు. ఇప్పుడు అట్టి పశువులు గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్నాయి. ఈ పశువులకు సంబంధించిన యజమానులు చుట్టుముట్టు గ్రామాలలో ఉంటే మూడు రోజుల్లో బండాలేమూరు అట్టి పశువులను తీసుకపోవాలని కోరారు. లేనియెడల వాటిని మూడు రోజుల తర్వాత గోశాలకు తరలిస్తామని చెప్పారు. కావున సంబంధిత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఈ విషయము ఆయా గ్రామాలలో దండోరా వేసి తెలియజేయాలని ప్రకటనలో కోరారు

# గజ్వేల్ పట్టణంలో గాలిపటాల దుకాణాల్లో పోలీసుల తనిఖీలు

## -నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు-గజ్వేల్ ఏసీపి కె. నర్సింలు





నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపి నర్సింలు అన్నారు.శనివారం రోజు గజ్వేల్ ఏసీపి కె. నర్సింలు ఆధ్వర్యంలోగజ్వేల్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. ముత్యం రాజు ఎస్సైలు ఎస్ ప్రేమ్ దీప్ ఏ. మల్లారెడ్డి గజ్వేల్ పట్టణంలోని వివిధ గాలిపటాలు మాంజా విక్రయ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు,నిర్వహించారు.దుకాణదారులు ఎవరూ కూడా నిషేధిత,చైనా మాంజాను విక్రయించకూడదని,హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి విక్రయాలు జరిపితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు షాపుల లైసెన్సులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

చైనా మాంజా వల్ల కలిగే నష్టాలు:

. గాజు పొడి పూత ఉన్న ఈ దారం వల్ల బైక్ రైడర్లు, పాదచారుల మెడలు,ముఖం కోసుకుపోయి ప్రాణాపాయం సంభవిస్తుంది.

ఆకాశంలో ఎగిరే పక్షులు ఈ దారంలో చిక్కుకుని తీవ్రంగా గాయపడటం లేదా మరణించడం జరుగుతుంది. ఈ దారం విద్యుత్ తీగలకు తగిలితే షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. నైలాన్ మరియు రసాయనాలతో తయారయ్యే ఈ మాంజా భూమిలో కరగదు, పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది.చైనా మాంజా వాడకం విక్రయం చట్టరీత్యా నేరం.దీనివల్ల జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రమాదకరమైన చైనా మాంజాను కొనివ్వవద్దని, పర్యావరణానికి ప్రజల భద్రతకు అనుకూలమైన సాధారణ పత్తి కాటన్ దారాన్ని మాత్రమే ఉపయోగించాలని కోరడమైనది. ప్రజలందరూ పోలీసులకు సహకరించి సురక్షితంగా పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశాడమైనది అని గజ్వేల్ ఏసీపి కె. నర్సింలు తెలిపారు.

అక్షర విజేత
ఆదివారం 28 డిసెంబర్ 2025

# కార్మిక,కర్షకులకి,బడుగు బలహీన వర్గాలకు దండ అండ సిపిఐ జెండాకు వందేళ్ళు

ఎమ్మిగనూరు డిసెంబర్ 27
భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐశతాబ్ద కాలంగా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు, కార్మిక కర్షకులకు అండగా ఉంటూ అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత సిపిఐ కి ఉందని సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు యు. ఈరమ్మ అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో గొట్టులు బీడు లోనీ రాఘవేంద్ర నగర్ లో సిపిఐ శత వార్షికోత్సవం సందర్భంగా సిపిఐ జెండాను సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు యు. ఈరమ్మ ఎగురవేశారు. పెద్దబావి దగ్గర సిపిఐ జెండా ను సిపిఐ సీనియర్ నాయకులు దాదావలి ఎగిరివేశారు.అనంతరం సిపిఐ నాయకులు వీరేష్, విజయేంద్ర, యు. ఈరమ్మ,,సమీఉల్లా, మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నిర్బంధకాండకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబరు 26న కాన్పూర్ ఉత్తరప్రదేశ్.గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి గడిచిన 100 ఏళ్ళ కాలంలో ఎన్నో వీరోచిత పోరాటాలు, మహోన్నత త్యాగాలు, మహత్తర విజయాలకు సీపీఐ ప్రతీకగా నిలిచిందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కమ్యూనిస్టులను అరెస్టు చేసి మీరట్ కుట్ర కేసుల్లాంటి అనేక తప్పుడు కేసులు బనాయించి దశాబ్దాల పాటు జైళ్ళలో పెట్టారన్నారు.స్వాతంత్ర్యం తరువాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులోపనిచేసిందన్నారు..రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, ఫెడరల్ వ్యవస్థలు మతతత్వ ఫ్యాసిస్టుల శక్తుల దాడికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడి ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులపై ఉందన్నారు. కుల, మత రహిత సోషలిస్టు సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల లక్ష్యమని, ఆ లక్ష్యం కోసం, మెరుగైన భారతదేశం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతామని ఉద్ఘాటించారు. ఈ విప్లవాత్మక,సాహసోపేతమైన ప్రస్థానం ఇప్పుడు 101 వ సంవత్సరంలోకి అడుగుపెడుతోందన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొని వేలాదిమంది కార్మికులను చైతన్యం చేసి స్వాతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కుతుంది అని ఆయన కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేసి ఎంతోమంది కమ్యూనిస్టు నాయకులు జైలు జీవితం గడిపారని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్ర్యంతీసుకురావడంలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించి ఆ పోరాటాలతోనే స్వాతంత్రం సాధించిందని అన్నారు. ఇప్పుడు అధికారం చాలయిస్తున్న మతోన్మాద బిజెపి ఆనాడు ఏ ఉద్యమాలు చేయకుండా స్వాతంత్ర పోరాటంలో పాల్గొనకుండా ఇప్పుడు అధికారం అనుభవిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ మతాల మధ్య చిచ్చుల పెడుతూ దేవుడి పేరుతో పబ్బం గడుపుకుంటూ కులాల పేరుతో గొడవలు పెడుతూ చోద్యం చూస్తుందని ఆయన విమర్శించారు. ఆనాటి నుండి నేటి వరకు ఎర్రజెండా అప్పుడు ఇప్పుడు ఎప్పటికీ పేద ప్రజలకు అండగా ఉంటూ వారి





సమస్యలనుపరిష్కరించడంలో నిత్యం ప్రజా పోరాటంలో ఉండి, ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి ప్రజల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన కొనియాడారు. ఏడాది కాలంగా భారత దేశ వ్యాపితంగా జరుగుతున్న సిపిఐ శాతవాసంతాల వేడుకలు ముగింపు సందర్భంగా జనవరి 18 వ తేదీన లక్షలాది మందితో భారీ ర్యాలీ, బహిరంగ సభ ఖమ్మం జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ఆ కార్యక్రమంలో కార్మికులు అందరూ పాల్గొవాలి అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నాయకురాలు వాణి, రాములమ్మ,ఈరమ్మ, రేణుక, భాగ్యలక్ష్మి, లక్ష్మి, రజియా, ఈరమ్మ మాబి, మునెమ్మ, నరసింహులు, వీరాంజిగౌడ్, వీరేష్, రాములమ్మ, సావిత్రమ్మ, ఆసంబి, తదితరులు పాల్గొన్నారు



# కొండాపూర్ సర్పంచ్, ఉపసర్పంచ్‌ను సన్మానించిన ద్వారకానగర్ కాలనీ వాసులు...

అక్షరవిజేత మామడ:ఇటీవల ఎన్నికైన కొండాపూర్ గ్రామ నూతన సర్పంచ్ భాస్కర్,ఉపసర్పంచ్ పోతన్న ను ద్వారక నగర కాలనీవాసులు కొండాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి భవిష్యత్తులో కొండాపూర్ గ్రామాన్ని మరింత అభివృద్ధిపథం లో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ సన్మానించడం జరిగింది.ఇందులో షేక్ మౌలానా,పాటిల్ ప్రకాష్ రెడ్డి,రామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నాలుగవ రోజు నాద సమ్మేళనం

అక్షర విజేత గజ్వేల్ :
శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో నాలుగో రోజు శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు హరే రామ భజనలతో నాద సమ్మేళనాన్ని తలపించారు. చుంచనకోట తిగుల్ల కొండాపూర్ రాజాపేట నరసన్నపేట పాములపర్తి రామ్ శెట్టిపల్లి కొండాపూర్ అంగడికిష్టాపూర్ తదితర గ్రామాల నుంచి భగవత్ సేవా సమాజం శాఖల ప్రతినిధులు హాజరై నామ సాగరంలో ఓలలాడారు. చుంచనకోట భువనేశ్వరి పీఠం నిర్వాహకులు లలితామతి శర్మ తన శ్రావ్యమైన కంఠంతో ఏకధాటిన హార్మోనియం వాయిస్తూ రెండు గంటలపాటు హరే రామ భజన చెబుతూ భక్తులను ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లారు. ఆ సమయంలో సాధ మంటప ప్రాంగణమంతా లయబద్ధమైన రామనామ స్మరణలో మార్మోగింది. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు ఆశ్రమంలో నిర్వాహకులు భోజన పలహార తేనెటీ వసతిని అందించారు.



# గ్రామా అభివృద్ధికి పాటుపడాలి

## పాలకవర్గ సభ్యులను అభినందించిన-మాజీ మంత్రి హరీష్ రావు

అక్షర విజేత గజ్వేల్:
మాజీ మంత్రి హరీష్ రావును నూతన పాలకవర్గ సభ్యులు కలిశారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని శివార్ వేంకటాపూర్ స్థానిక ఎన్నికల్లో గెలిపొందిన సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు ను హైదరాబాద్లోని వారి నివాసంలో నూతన సర్పంచ్ మర్కూక్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్,ఉపసర్పంచ్ పుట్ట మానస ప్రకాష్ వార్డ్ సభ్యులు బచ్చల శ్రీనివాస్ పుట్ట యాదమ్మ సత్యనారాయణ, బొక్కి పర్వతలు పుట్ట మహిపాల్ మద్ది మమత దస్తగిరి గడ్డం జీవన్, మర్యాదపూర్వకంగా కలిశారు. తధానంతరం గెలిపొందిన నూతన పాలకవర్గ సభ్యులను సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లు ప్రజలతో మమేకమై ఐక్యతతో ఉండి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని అభివృద్ధి ప్రజాసేవ లక్ష్యంగా నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లు ఒకరికి ఒకరు తోడై గ్రామా అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆదిబట్ల సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా బి.సత్యనారాయణ రెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీని జిహెచ్ఎంసి 15వ సర్కిల్ గా ఏర్పాటు చేశారు. శంషాబాద్ జూన్ లో ఆదిభట్ల సర్కిల్ లో నాలుగు వార్డులు కొంగరకలాన్, ఆదిభట్ల, తుర్కయంజాల్, తొర్రూర్ లను విలీనం చేశారు.
నూతనంగా ఏర్పడ్డ ఆదిబట్ల సర్కిల్-15 కు నూతన డిప్యూటీ కమిషనర్ గా బి.సత్యనారాయణ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న బాలకృష్ణ ను జిహెచ్ఎంసిలోని మాదాపూర్ సర్కిల్ కు బదిలీ చేయడం జరిగింది.

# ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం గా ప్రకటించాలి

# నీ గోనెగండ్ల లో రాస్తోరోకో.

**-ఎమ్మిగనూరు అభివృద్ధిపై అధికార, ప్రతిపక్షపార్టీలు నోరుమెదపలి లేని యెడల ఉద్యమలు ఉదృతం చేస్తాం.జేపీసీ సి రంగయ్య**





ఎమ్మిగనూరు డిసెంబర్ 27
ఎమ్మిగనూరు జిల్లా చేయాలని గోనెగండ్ల ప్రాంతంతో పాటు పశ్చిమ ప్రాంతంలో ఉన్న అన్ని నియోజవర్గాలు అభివృద్ధి అవుతాయి అని విద్యార్థి , యువజన, ప్రజాసంఘాలు జేపీసీ నాయకులురాజేష్,రంగయ్య , చిన్ని ప్రసాద్, చార్లెస్ డిమాండ్ చేశారు అనంతరం గోనెగండ్ల మండలం కర్నూలు, ఎమ్మిగనూరు ప్రధాన రహదారి నందు రాస్తారోకో నిర్వహించడం.ఈసందర్భంగా మాట్లాడుతూ ఆదోని జిల్లా కి మేము అడ్డు కాదని అన్ని అర్హతలు ఉన్న ఎమ్మిగనూరు ను జిల్లా చేయాలనీ డిమాండ్ చేశారు. కేవలం కొంతమంది రాజకీయ లబ్ది కోసం యెమ్మిగనూరు ప్రజల మనోభావాలను దెబ్బతిస్తున్నారని అభివృద్ధి కి అడ్డుకట్ట వేస్తున్నారని ఇక్కడ ఓట్లు సీట్లు మాత్రమే కావాలి అభివృద్ధి వద్దని పరోక్షంగా తెలియజేస్తున్నారని ఇది ప్రజలు గమనించాలని తెలిపారు. జిల్లా చేయాల్సి వస్తే ఎమ్మిగనూరు లో బనవాసి నందు వేల ఎకరాలు భూములు ఉన్నాయి అన్నారు ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాలు పెట్టువచ్చు అన్నారు. ఆదోని నీ పారిశ్రామికంగా అభివృద్ధి చేయవచ్చు అన్నారు. అలాగే ఆదోని, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం వంటి ప్రాంతాలకు ఎమ్మిగనూరు మధ్యలో ఉంటుంది అన్ని రకాల వసతులకు అందుబాటులో ఉంటుంది అన్నారు యెమ్మిగనూరు రెండు రాష్ట్రాల సరిహద్దులకు సెంటర్ అని తెలిపారు. ఎలాంటి మత ఘర్షణలకు చోటు లేకుండా శాంతి కి నిలయం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లోనే తక్కువ క్రైం ఉన్న నియోజకవర్గం యెమ్మిగనూరు అని తెలిపారు. ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం అయితే ప్రక్కన ఆదోని,మంత్రాలయం మరియు కర్నూలు నగరం ఒక కారిడార్ చేస్తూ ఒక పెద్ద నగరం ఏర్పడుతూ అన్ని రకాల రవాణా వ్యవస్థ ఏర్పడుతుందన్నారు ప్రభుత్వం కి ఖర్చు తగ్గడానికి అన్ని వసతులు పాత భవనలు నిర్మితం అయి ఉన్నాయి అని తెలిపారు. ఐదు నియోజకవర్గలు అభివృద్ధి జరగాలి అనే డిమాండ్స్ తో ఉద్యమం ఉదృతం చేస్తామని తెలిపారు. ఎమ్మిగనూరు జిల్లా పై ప్రజాప్రదినిధులు స్పష్టమైన సమాధానం చెప్పకపోతే రోడ్లపై తిరగనీయం అని ఇది లక్షల మంది ప్రజల కోరిక అని వారి మనోభావాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు.కార్యక్రమం లో నాయకులు నరేంద్ర గౌడ్,లక్ష్మణ్ పరమేష్ రాజోలుప్ప రామ్ శివ నాని శ్రీను తిమప్ప నందవరం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గుడికల్ గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**-మానవాళికి రక్షకుడగా నేడు ఏసుక్రీస్తు పుట్టి ఉన్నారు**

ఎమ్మిగనూరు
మండల పరిధిలో గుడికల్ గ్రామంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటు సంఘ కాపరి. సుందర్ సింగ్ సంఘ పెద్దలు.ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ ప్రార్థన కూడికలో.ముఖ్యప్రసంగికుడిగా దైవజనులు రవితేజ. హాజరై దేవుని మందిరానికి వచ్చిన వారికి సందేశాన్ని తెలియజేశారు పాపులను రక్షించుటకు కన్య మరియమ్మ. కఠినే జన్మనిచ్చాడన్నారు కృప రక్షణ సమాధానం ఒకరి నోకరినీ ముద్దు పెట్టు కొనుననిఆయన సెలవిచ్చి యున్నాడని తెలిపారు ఈ ప్రార్థన కూడికలో సంఘ కాపరి. సతీమణి వారి కుటుంబ సభ్యులు సంఘ పెద్దలు విశ్వాసులు మహిళలు పురుషులు యవనసులు వృద్ధులు పిల్లలు ప్రార్థన మందిరంలో పెద్ద ఎత్తున ప్రార్థనకు హాజరైనారు అందరికీ దేవుని ఆశీర్వాదం ఉండాలని సుందర్ సింగ్ ప్రార్ధన చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు



# సాంకేతికతతో సామాన్యులకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-అంగన్‌వాడీ టీచర్లకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**

నంద్యాల
సామాన్య ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేసి, మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాలలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం తరపున 5జీ స్మార్ట్ మొబైల్ ఫోన్లను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల వివరాలు, వారి ఆరోగ్య స్థితిగతులు మరియు ఇతర కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేందుకు వీలుగా ఈ 5జీ మొబైల్స్‌ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకోవడం ద్వారా పాలనలో పారదర్శకత పెరుగుతుందని, తద్వారా లబ్ధిదారులకు వేగంగా సేవలు అందుతాయని మంత్రి ఫరూక్ వివరించారు. చిన్నారుల విషయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని, వారి ఎదుగుదలకు తోడ్పడాలని మంత్రి సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఎటువంటి సమస్యలున్నా వాటిని సకాలంలో పరిష్కరిస్తామన్నారు. ఏదైనా ఇబ్బంది ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలి" అని మంత్రి ఫరూక్ అంగన్వాడి కార్యకర్తలను తెలిపారుఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు



# టీటీడీ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా రామచంద్ర యాదవ్


తిరుపతి, డిసెంబర్ 27:



టీటీడీ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి గా వెంకట రామచంద్ర యాదవ్ ను శనివారం పెన్షనర్స్ భవనంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామచంద్ర యాదవ్ టీటీడీలో ఉద్యోగిగా పనిచేసే సమయంలో కూడా ఉద్యోగ సంఘ నేతగా టిటిడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని సేవలందించారు. పదవీ విరమణ అనంతరం రామచంద్ర యాదవ్ ను పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఆయన సేవలను అవసరమని గుర్తించిన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ ప్రతినిధులు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శిగా ఎన్నికైన రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తనను ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పెన్షనర్ల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చొరవ చూపడం నా వంతుగా సేవలందిస్తానని హామీ ఇచ్చారు. రామచంద్ర యాదవ్ నాయకత్వంలో అసోసియేషన్ మరింత బలోపేతమై పెన్షనర్ల కు ఆత్మవిశ్వాసం కలిగించడం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయడం వంటివి మీ నాయకత్వంలో ముందుకు సాగాలని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు.

# తాటి చెట్లు తొలగించిన భూ యజమానులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి.

**-జిల్లా కలెక్టర్ కు బొంగులూరు గౌడ సంఘం నాయకులు వినతి.**





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ బొంగులూరులో తాటి చెట్లను తొలగించిన భూ యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వివిధ శాఖలకు వినతి పత్రాలు అందజేశారు. శనివారం బొంగులూరు కల్లుగీత కార్మికులు మూల నరసింహ, భర్తల సత్తయ్య, మూల కృష్ణ, బర్తల జంగయ్య, ఎరుకల యాదగిరి, పడకంటి బలరాం, మరి కొంతమంది కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ కు, ఎక్సైజ్ శాఖకు వినతి పత్రాలు అందజేశారు. బొంగురు రెవెన్యూ పరిధిలో తాటి చెట్లను గీస్తూ తమ జీవనోపాధిని పొందుతున్న గీతా కార్మికుల తాటి చెట్లు నరికి వేయడంతో తమ జీవనోపాధి కోల్పోయామని అన్నారు. సుమారు 25 చెట్లను సర్వేనెంబర్78, 79, 80, 90 గల భూములలో భూ యజమానులైన సామ జనార్దన్ రెడ్డి అక్రమంగా గీతా కార్మికులకు తెలియకుండా తమ పొలంలో చెట్లను నరికి వేశాడని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరామన్నారు. గ్రామంలో ఎంతో మంది కల్లు గీసుకుని తమ కుటుంబాలను పోషిస్తున్నామని అన్నారు. చెట్లు నరికిన భూ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొని గీతా కార్మికులందరికీ తగిన న్యాయం చేయాలని తెలిపారు. లేనియెడల గీతా కార్మికుల అందరము జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానంద గౌడ్, మల్లేష్ గౌడ్, చంద్రయ్య గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# బలహీన వర్గాల సమిష్టి పోరాటాల తోనే జగన్ ఓటమి

**-డా.జి.దశరధాచారి, మిన్నల్ రవి**

శ్రీకాళహస్తి.

గత వైసిపి ప్రభుత్వ పాలనలో అణచివేతకు గురైన వారికి అండగా నిలవడం లోనూ, అరాచక జగన్ రెడ్డి తుగ్లక్ పాలనను అంతమొందించడంలోనూ బలహీన వర్గాల సమిష్టి పోరాటాలు అత్యంత క్రియాశీలకమైనవని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి మరియు వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి గుర్తు చేశారు.

గత వైసిపి అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ప్రతీ పోరాటంలో ముందుండి పార్టీ శ్రేణులలో స్ఫూర్తిని నింపిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రముఖ బిసి నాయకుడైన రెడ్డివారి గురవారెడ్డిని ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి ఆధ్వర్యంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ మరియు బిజెపి నాయకులు ఆయనకు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా దశరధాచారి మాట్లాడుతూ నాటి వైసిపి ప్రభుత్వ అరాచక చర్యలను ఎదుర్కొని నిలబడి, జగన్ రెడ్డిని గద్దె దింపడానికి ముందుండి పోరాటాలు చేసిన బిసి, యస్సీ, యస్టీ మరియు మైనారిటీ వర్గాలకు అటు నామినేటెడ్ పదవులలో మరియు ఇటు తెలుగుదేశం పార్టీ యొక్క వివిధ కమిటీలలో ఇప్పుడు ఇస్తున్న దాని కన్నా మరింతగా వారి ప్రాతినిధ్యం పెంచి, వారి త్యాగాలకు తగిన గౌరవం దక్కేలా చూసే బాధ్యత ఎన్డీయే కూటమి లోని తెలుగుదేశం పార్టీ, బిజెపి మరియు జనసేన



పార్టీలు తీసుకోవాలని సూచించారు.

సన్మాన గ్రహీత రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల త్యాగాలే తెలుగుదేశం పార్టీకి మూలధనం అని, జగన్ రెడ్డి యొక్క రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ఎదుర్కునే క్రమంలో తమ మాన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన గొప్ప కార్యకర్తలకు పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. అటువంటి ఘనత వహించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడైనందుకు తాను గర్వంగా భావిస్తున్నానని, తనకు వచ్చిన విధంగానే తెలుగుదేశం పార్టీ విజయం కొరకు కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్, నందమూరి బాలకృష్ణ తనపై ఎంతో నమ్మకంతో తనకు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా అవకాశం కల్పించారని,వారి నమ్మకాన్ని వమ్ము కానీయకుండా గ్రంథాలయ సంస్థ ఔన్నత్యాన్ని పెంచడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పై కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ కార్యకర్తల త్యాగాలను విస్మరించకుండా,వారి కష్టనష్టాలకు పరిష్కారంగా నిలిచి,వారిని ఆదుకోవడానికి తెలుగుదేశం పార్టీ,బిజెపి మరియు జనసేన పార్టీలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముక్త కంఠంతో సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా.జి.దశరధాచారి,మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు,బీమాల భాస్కర్ ముదిరాజ్,డి.వి.నారాయణ, బిజెపి నాయకులు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి,యస్వీ రమణ,వజ్రం కిషోర్,మునిరాజా యాదవ్,కోట చంద్రశేఖర్,ప్రముఖ న్యాయవాదులు సురేంద్ర ముదిరాజ్,అంకయ్య,బిసి మరియు యస్సీ విభాగం విభాగం నాయకులు జనార్ధన్ రెడ్డి,మణి,కుమార్,కూలి సన్నీ, రామకృష్ణ,సంజాకుల మురలీకృష్ణ,సుజిత్, సాయి నాయుడు,రమేష్,కృష్ణమూర్తి, నాగరాజు,శేఖర్,శంకరయ్య,పూల శేఖర్,సులేమాన్,భాస్కర్,ఆనంద్,గాజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ గ్రామాలకు కేంద్రం చెక్:

**- జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అనూరాధ**

రేపల్లి . 27 12 25



పి పి విధానం పై వైసీపీ నాయకులు చేస్తున్న డ్రామాలకు కేంద్రం చెక్ పెట్టిందని గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనూరాధ అన్నారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ వైద్య..ఆరోగ్య రంగంలో పిపిపి విధానంపై గత వైసిపి ప్రభుత్వం చేసిన విమర్శలు,అసత్య ప్రచారాల నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా స్పష్టత ఇవ్వటం జరిగిందని ఆమె అన్నారు.ఈ నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్రంలో వైద్య సేవలను మెరుగు పరచటానికి పిపిపి విధానమే సరైన మార్గమని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.దీని ద్వారా మౌలిక వసతులు పెరగడమే కాకుండా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కేంద్రమంత్రి ప్రకటించిన లేఖలో పేర్కొన్నారని అనురాధ తెలిపారు. ఈ ప్రాజెక్టులకు కేంద్రం ఆర్థిక ప్రోత్సాహకాలు కూడా అందిస్తుందని పిపిపి పట్ల ప్రభుత్వంపై భారం తగ్గి వైద్య సేవలో నాణ్యత పెరుగుతుందని మంత్రి తెలపటం రాష్ట్ర ప్రజలకు ఆనందం కలిగిస్తుందని ఆమె తెలిపారు.

## కామ్రేడ్ చందోలు నాగేశ్వరరావు మృతికి ఘన నివాళులు

రేపల్లె..



సీనియర్ విప్లవ కమ్యూనిస్టు రైతు కూలీ సంఘం సభ్యులు కామ్రేడ్ చందోలు నాగేశ్వర రావు కి జోహార్లు నాగేశ్వర రా.వు(95).. వయోభారం ఆరోగ్య సమస్యలతో పేటేరు గ్రామంలో తుది శ్వాస విడిచారు. కామ్రేడ్ నాగేశ్వరావు భౌతిక కాయాన్ని సందర్శించి, ఎర్రగుడ్డ కప్పి, పూలమాల వేసి అంతిమయాత్రలో పాల్గొని జోహార్లు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ తరపుగా మరివాడ వెంకటరావు, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కౌతరపు సీతారామయ్య, జానం భాస్కరరావు,జగ్గారపు కోటేశ్వరరావు, పార్వతి, విజయ, చందోలు ప్రసాదు, బేతపూడి ఏసు పాదం అన్నదమ్ములు, అన్నదమ్ముల పిల్లలు, బంధుమిత్రులు, పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పల్లె పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**..భారీ సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు..**

పత్తికొండ ,డిసెంబర్ 26 వ

పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక తేరు బజార్‌లో శుక్రవారం సాయంత్రం పల్లె పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.

సాయంత్రం సరిగ్గా 6 గంటలకు ముఖ్య అతిథుల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ, తమ ప్రియతమ నాయకుడు కేఈ శ్యామ్ కుమార్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నినదించారు. బాణసంచా కాల్పులు, కార్యకర్తల కేరింతలతో తేరు బజార్ ప్రాంతం హోరెత్తిపోయింది.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోద్ కుమార్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బతిన లోకనాథ్,

టిడిపి రాష్ట్ర గిరిజన మండలి సభ్యులు వెంకటపతి, టిడిపి నాయకులు బత్తిని రాజశేఖర్

ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ నాయకత్వంలో పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ వేడుకల్లో టీడీపీ నాయకుల తో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద



ఎత్తున తరలివచ్చారు. జన సందోహంతో తేరు బజార్ కిక్కిరిసిపోయింది. పల్లె పవన్ కుమార్ గారు వచ్చిన అతిథులను గౌరవించి, కార్యక్రమం దిగ్విజయం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఐలవరంలో శ్రీ వేణుగోపాల స్వామికి ధనుర్మాస ప్రత్యేక పూజలు

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె

::- ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సమరసత నగర సంకీర్తన సంఘం ఆధ్వర్యంలో ఐలవరం శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నుండి ధనుర్మాస నగర సంకీర్తన కార్యక్రమాలు ఘనంగా జరుపుతున్నారు తొలిత ఆలయ ప్రధాన అర్చకులు దీవి రఘునాథ చక్రవర్తి ప్రభాత సేవ తిరుప్పావై గోత్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహించారు



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సంక్షేమం కోసం అనాదిగా ఆ స్వామి వారిని కీర్తిస్తూ గ్రామంలో మేలుకొలుపు నగర సంకీర్తనలు చేయడం జరుగుతుందన్నారు ధనుర్మాసంలో ఉదయాన్నే స్వామిని దర్శించి కీర్తించటం వల్ల పుణ్యం లభిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు కొసనం భాస్కర వెంకట రమణ, జొన్నాదుల సాంబశివరావు, గుద్దంటి జగన్ మోహనరావు, వామనపల్లి కోటేశ్వరరావు కొడాలి నరసింహారావు జొన్నాదుల సూర్యావతి తదితరులు పాల్గొన్నారు

## గోవాడ బాల కోటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వెంకట శ్రీనివాస శర్మ మృతి..

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె



రేపల్లె నియోజకవర్గం లోని చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి గ్రామానికి చెందిన స్వర్ణ వెంకట శ్రీనివాస శర్మ శనివారం నాడు శివ సాయుద్యం పొందినారు. శ్రీనివాస శర్మ గోవాడ బాల కోటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులుగా శతాధిక ప్రతిష్టాచార్య ఆగమ పరీక్ష అధికారిగా ఉన్నారని పొన్నపల్లి సత్యనారాయణ రావూరి ఆంజనేయులు

చావలి శ్రీధర్ శర్మ తెలియజేశారు ఈయనకు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు..

## డిసెంబర్ 31న పింఛన్లు పంపిణీ.

కమిషనర్ ఎన్.మౌర్య.



ఒక్క రోజు ముందుగానే డిసెంబర్ 31 వ తేదీన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయనున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి ఒకటవ తేదీ నూతన సంవత్సరం కావడంతో ఈ నెల 31 వ తారీఖునే పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. లబ్ధిదారులు అందరూ డిసెంబర్ 31న పింఛన్లు అందుకుని, ఆనందంతో నూతన సంవత్సరం లోకి అడుగుపెట్టాలని కమిషనర్ ఎన్. మౌర్య ఆ ప్రకటనలో అకాంక్షించారు.

## ఎద్దుల దొడ్డి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న గ్రామ పెద్దలు

తుగ్గలి రిపోర్టర్ వీరాంజనేయులు డిసెంబర్ 25 గురువారం తుగ్గలి మండలం ఎద్దులదొడ్డి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని చర్చి ప్రార్థన నిర్వహించారు అయితే ఎద్దులదొడ్డి గ్రామంలో ప్రతి సంవత్సరం ఎంతో ఆనందంగా ఆటల పోటీలతో పాస్టర్ రివ రెండ్ జి పాల్ క్రిస్మస్ పెద్దలతో ఎంతో ఉత్సాహంగా క్రిస్మస్ అంటే మన దేశం కోసం మన ప్రజల కోసం ప్రార్థిస్తూ తన వెలుగు నడువాలని యేసు ప్రభువైన దేవాది దేవుడు మా హృదయాల్లో ఉంటున్నాడని ఎద్దులదొడ్డి పాస్టర్ రివ రెండ్ జి పాల్ మనస్ఫూర్తిగా వారి కోసం ప్రార్థిస్తూ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నాం అని ఆయన కోరారు



## ఎరువులు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవు..

**. రేపల్లె డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లక్ష్మి**



బాపట్ల జిల్లా రేపల్లె

రేపల్లె మండలం లోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద సహాయ వ్యవసాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మీ అధ్యక్షతన మండలంలో ఉన్నటువంటి ఎరువుల డీలర్లు విత్తనాలు పురుగుమందుల డీలర్లకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో డీలర్లు అందరూ కూడా స్టాక్ బోర్డులు మెయింటైన్ చేయాలని అలాగే ఎవరైతే అధిక ధరలకు అమ్మితే వారిపైన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేసినారు అలాగే టోల్ ఫ్రీ నెంబర్ కంట్రోల్ రూమ్ నెంబర్లను వారి యొక్క స్టాక్ బోర్డులు వివరాలను కూడా అన్నీ కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు మాట్లాడుతూ అందరూ తప్పనిసరిగా రికార్డున్ని సరిగా ఉండేలాగా చూసుకోవాలని ఏదైనా అమెండ్మెంట్ లో ఉన్నట్లయితే చేసుకోవాలని తెలిపి ఉన్నారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించ కుండా రైతులందరికీ కూడా ఎంఆర్పి దరలకు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల లో ఇన్పుట్ డీలర్లు అందరూ హాజరైనారు...

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

**సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల**

**రేపల్లె సబ్ జైలును సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి..**

రేపల్లె

రేపల్లె, మండల న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి, ఎస్ పిడి వెన్నెల సబ్-జైలు, రేపల్లె ను శనివారం సందర్శించారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని క్షణకావేశానికి లోనై శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు బయటికి వెళ్లిన తర్వాత నేరాలకు దూరంగా ఉండాలని జడ్జి వారికి సూచించారు.. ఖైదీల ఆహార సదుపాయాలు, గదులు, పరిసరాలు పరిశీలించారు. ఖైదీల కేసుల వివరాలు తెలుసుకొని వారికి గల న్యాయ సహాయం గురించి తెలియజేశారు. సబ్ జైల్ అధికారి వెంకటేశ్వరావు సిబ్బంది పాల్గొన్నారు..





పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ అన్న గారి జన్మదినాన్ని పురస్కరించుకొని పత్తికొండ టీ.ఎన్.ఎస్.ఎఫ్ (తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమం పత్తికొండ పట్టణంలోని స్థానిక తెరుబజార్ నందు నిర్వహించగా, సుమారు 50 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా టీ.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు మాట్లాడుతూ, కేఈ శ్యామ్ కుమార్ అన్న గారు ప్రజాసేవలో ఎప్పుడూ ముందుంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని, ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.

రక్తదానం వంటి మహత్తర కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టీ.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.